

# అతని కోరిక

## కొచ్చెర్లకోట వెంకటసుబ్బారావు

రాత్రి భోంచేసి పడకగదిలోకి ప్రవేశించాడు ాధవరావు. సిగరెట్ ముట్టించి పెదాలను సున్నాగా ంట్టి విలాసంగా రింగులు వదులుతున్నాడు. ంచం మీద మాధవి. సౌందర్యాన్ని అందంగా ప్యాక్ సిన మాధవి జాకెట్టు మీదుగా మెల్లగా కొంతల ంద తేలిపోయే పొగమంచులా సిగరెట్టు పొగ, చ్చని స్పర్శ, నరాలు జివ్వు మనిపించే స్పర్శ, ఆ ర్శ అతనికి ఎంతో పరిచయమయినప్పటికీ ఆ ంం ఎందుకో అనిర్వచనీయమైన ఆనందం. న్నగా మత్తుగా వస్తున్న మల్లెల పరిమళం. ాధవిని గుండెలకు హత్తుకుంటూ లాలనగా న్నాడు.

"మాధవీ!! నువ్వు ఏమీ అనుకోకుండా వుంటే క్కమాట. చిరకాలంగా ఓ చిన్న కోరిక ముల్లులా గుండెల్లో కలుక్కు మంటూంది. వాయిదా సుకుంటూ వచ్చాను. ఇహ జాప్యం. రించలేకుండా వున్నాను. ఈ రోజు నువ్వు మాంఛి మూడ్‌లో వున్నావని అడుగుతున్నా. తీరుస్తావా?" ఎరోసారి గుండెల నిండా దమ్ములాగి రింగులు పైకి ధిలాడు. వాటిని చూడగానే మాధవి మూడ్ ారిపోయింది. తన చక్రాల్లాంటి కళ్లను ఈ ూమ చక్రాలు వెక్కిరించటమా!

"నాకూ ఓ పెద్ద కోర్కె వుంది. అరుస్తారా? రుస్తారా?" చాలా నిష్ఠూరంగా అంది.

"తప్పకుండా! సందేహమా? కంచి పట్టు చీర ావాలా? రవ్వల నెక్లెస్ కావాలా? రేపే కొందాం" ాటక పక్కీలో చెప్పుకు పోతున్నాడు. అతని ూటలకు అడ్డుపడుతూ అంది మాధవి–

"వెధవ చీరలూ, బోడి నగలూ ఎవరికి కావాలి? ముందు మీరు ఆ సిగరెట్లు మానితే చాలు. అదే పదివేలు. అప్పుడే మీ కోర్కె ఏదైనా సరే తీరేది."

పిడుగు పడ్డట్టు అయింది. సిగరెట్లు మానటమా!! భోజనం మానినా ఏమంత కష్టం కాదేమో! కాలేజీలో చేరిందగ్గర్నుంచి అతడు నిత్యాగ్ని హోత్రి. అకస్మాత్తుగా యిప్పుడు వ్రతభంగం చేయటమా! కాని తప్పదు. మాధవి కోరిక ముందు తీరాలి. ఆవిడ మంచి మూడ్‌లోకి రావాలి. తన కోరిక తీరాలి. అందుకే "సరేనని" ఒప్పేసుకున్నాడు.

తెల్లవారి లేవగానే అప్రయత్నంగా అతని చేతులు సిగరెట్టు పెట్టె పైకి పోయాయి. మరుక్షణంలో మాధవి గుర్తుకొచ్చింది. దీనంగా దాని వంక చూస్తూ మిన్నకుండి పోయాడు. లంచ్ అయింతర్వాత మళ్లీ సిగరెట్టు తాగాలనిపించింది. మాధవికి తెలియదుగా. కాల్చినా ఫర్వాలేదు. కానీ అతని మనస్తత్వం అలాంటిది కాదు.

ఎలాగైతేనేం పగలంతా ఒక్క సిగరెట్టు కూడా ముట్టించలేదు. మాధవి సంబర పడిపోతుంది. ఈ రాత్రికి తన చిరకాలవాంఛ తీరుతోంది "జయించాను" అనుకున్నాడు. కానీ అతను అనుకున్నంత తేలికగా సమస్య పరిష్కారం కాలేదు. కనీసం వారం రోజులన్నా నిగ్రహంగా వుంటేనే కాని తను లొంగనని మాధవి ఖరాఖండిగా చెప్పింది. మాధవరావు హతాశుడయ్యాడు.

పళ్ల బిగువున వారం రోజులు గడిపాడు. క్రమంగా సిగరెట్టు అలవాటు తప్పిందనే చెప్పాలి. అతని శ్రీమతి కూడా సంతోషించింది.

ఆనాడు సాయంత్రం అభ్యంగన స్నానం చేసి, కురులు ఆరబోసుకుంటూ వరండాలో నిలబడి, భర్త కోసం ఎదురు చూస్తూ వుంది మాధవి.

"ఏమిటి, శ్రీమతిగారు గాలిలో తేలిపోతున్నారు? ఈ రోజు ఏమైనా స్పెషలా?" అని కొంటెగా అంటూ వచ్చాడు మాధవరావు.

"అవును మరి. వారం రోజులు ఘోర తపస్సు చేసి, సిగరెట్టు త్రాగడం మానేసి దేవిని ప్రసన్నం చేసుకున్నారుగా. మీ కోర్కె తీర్చక తప్పుతుందా? అంటూ జబ్బ పట్టుకొని లోనికి అతడ్ని తీసుకు పోయింది.

రాత్రి బాగా ముస్తాబై గదిలోకి ప్రవేశించింది మాధవి. కాలం ఆమె అందంతో కుస్తీ పట్టింది. కానీ చివరకు ఓడిపోయి బహుమతిగా నాజూకైన మరింత బిగువు యిచ్చింది. ఆమె ముంగురులు అతని మనస్సున ముసిరే కోర్కెలా వున్నాయి. ఇప్పుడు అతనికి సిగరెట్టు తాగాలనిపించటం లేదు.

పరిపూర్ణ ఆనందంతో ద్విగుణీకృత ఉత్సాహంతో ఎత్తైన తన వక్షస్థలాన్ని, బలిష్ఠమైన అతని ఛాతీపై మోపి, మృదువుగా అధరాలను కదిలిస్తూ అమృత ఝురిలా అంది.

"చెప్పండి శ్రీవారూ!!! యింత కాలంగా అణచుకున్న తమ తీయని కోర్కె. ఏది అడిగినా ఈ రోజు మనం ఓ. కె. 'లేదు' అనేది లేదు. నా ముచ్చట తీర్చేరుగా మరి. తమరి ముద్దు తీర్చద్దూ. ఊ..... కానీయండి. ఆలస్యం ఎందుకు? ఏమిటి తమ కోర్కె?" అంటూ మాధవి అతడ్ని ఉక్కిరి బిక్కిరి చేసింది.

"ఏమీలేదు మాధవి. మన మొదటి రాత్రే చెబుదామనుకున్నా కానీ,"

"అబ్బ సరేనండి. ఈ రోజా తీరుతుందిగా సప్నెన్సులో. పెట్టక సెలవియ్యండి." అంటూ అధరాలను మృదువుగా చేతి వేళ్ళతో స్పర్శిస్తూ అంది.

"నేను ఓ సైంటిస్టును కావాలని, విదేశాలకు వెళ్ళాలని, గొప్ప గొప్ప శాస్త్రవేత్తలతో కల్సి పని చేయాలనే అద్భుతమైన విషయాలు కనిపెట్టాలని ఎన్నెన్నో కలలు కనేవాడ్ని. మా ఆర్థిక పరిస్థితులవల్ల ఒక్కటీ నెరవేరలేదు. చివరికి ఓ సామాన్యమైన డాక్టరుగానే మిగిలిపోయాను.

"ఇప్పుడు మునిగిపోయిందేముందీ. మీకు యిప్పుడు ప్రాక్టీసు బాగానే వుందిగా, బాగా డబ్బు సంపాదించి కూడ బెడదాం, దాంతో విదేశాలకు వెళ్ళవచ్చు."

"ఇప్పుడు అంత వుత్సాహం లేదు. నాకు సాధ్యపడదు. అందుకే మన సంతానమైనా అంతటి గొప్పవాళ్ళు కావాలి. మనం సాధించలేనిది మన పిల్లలు సాధించాలి. అది చూసి మనం గర్వపడాలి. ఇలా కోరుకోవడంలో తప్పులేదు కదూ"

"తప్పు ఏముంది? ప్రతి వాళ్ళూ తమ పిల్లలు గొప్ప వాళ్ళు కావాలనే ప్రజలు వేయి నోళ్ళ వాళ్ళను పొగడాలని అనుకుంటారు. మీరు అలా అనుకోవడంలో తప్పేముంది?"

"అయితే ఒకటే మార్గం. మామూలు పద్ధతిలో అయితే నా కోరిక నెరవేరక పోవచ్చు. నేను వుహించిన సంతానం కలగక పోవచ్చు. అందుకే నేను ఓ ఉపాయం ఆలోచించాను."

"ఏమిటా?"

"నీకు టెస్టు ట్యూబ్ బేబీ అంటే ఏమిటో తెల్సా?"

"ఏదో పిల్లలు కలిగేందుకు కృత్రిమమైన పద్ధతి అని చదివాను. పిల్లలు లేనివాళ్ళు కూడా ఆ పద్ధతి ద్వారా సంతానం పొందగలరట. అయినా ఆ టెస్ట్ ట్యూబ్ బేబీ గొడవ యిప్పుడెందుకు?"

"చాలా అవసరం. నా కోరికకు దానికి చాలా సంబంధం వుంది. మనకు ఓ మేధావి జన్మించాలంటే ఆ పద్ధతినే అవలంభించాలి.

స్త్రీ తన శీలం పోగొట్టుకోకుండానే, యిది సాధ్యపడుతుంది. దీనికి పరపురుషుని సంపర్కం అవసరంలేదు. పురుషుని స్పెర్మని స్త్రీ ఓవాన్ని టెస్ట్ ట్యూబ్‌లో ప్యూజన్ చేసి, స్త్రీ యొక్క వూంబ్‌లోకి ప్రవేశ పెడతారు. అలా స్త్రీ గర్భం ధరిస్తుంది. తనలో పెరగటం వల్ల స్త్రీ అది తన సంతానమే అనే అనుభూతిని కూడ పొందుతుంది."

"ఇంతకూ ఈ సైన్సు పాఠాలు నా కెందుకు చెబుతున్నారు.?"

"మనం ఆ పద్ధతే అవలంబిస్తే బాగుంటుందని నా ఉద్దేశ్యం. ఇలా చేయటంలో ఏమీ తప్పులేదు. ప్రమాదం అంతకన్నా లేదు. డబ్బు ఖర్చు అంటావా మనకు అది పెద్ద లెక్కలోనిది కాదు. మనకు మేధావంతులైన సంతతి కలుగుతుంది."

"అపండి ఇలాంటి తుచ్ఛమైన కోరిక మీకు కలుగడం నా దురదృష్టం."


"ఇది దురదృష్టం కాదు అదృష్టం. నేను సాధించలేని విజయం నా బిడ్డలు సాధిస్తే చూడాలని కోరుకోవడం తప్పంటావా? నా బిడ్డ ఓ సైంటిస్టు అయ్యి పేరు ప్రతిష్టలు పొందుతుంటే మనకు గర్వంగా ఉండదా? మాధవీ! నీకు మాత్రం బిడ్డలు గొప్పవాళ్ళు కావాలనే కోరిక ఉండదూ?"

"ఉంటుంది. తమ బిడ్డలు గొప్పవాళ్ళు కావాలని ప్రతీ తల్లిదండ్రులు కోరుకుంటారు. కాని తమ సంతానం సక్రమ సంబంధంతో పుట్టాలనీ అనుకుంటారు గాని అక్రమ సంబంధంతో కాదు."

"ఇందులో అక్రమ సంబంధం ఏముంది' శారీరకమైన సంబంధం ఉంటేనే దానిని అక్రమ సంబంధం అంటాం. శారీరకంగా అతడెవరో నువ్వెవరో."

"చాలా పొరబడ్డారు. "ఆత్మావై పుత్ర నామాసీ అన్నారు పెద్దలు. మన ప్రతి బింబాన్ని చూసుకోవాలని మనం బిడ్డల్ని కంటాం. మన ప్రతిబింబాలే కాబట్టి మనం సంతానాన్ని ప్రాణపదంగా ప్రేమిస్తాం. వారి అభివృద్ధే మన అభివృద్ధి అనుకుంటాం. వారి కష్ట సుఖాలను మనవిగా భావిస్తాము. కాని ఇదంతా ఎప్పుడు? వారు మన బిడ్డలే అయినప్పుడు. పరాయి బిడ్డ అని తెలిసినప్పుడు మనకు ఈ సంతృప్తి ఉండదు."

"మీ కోరిక నిజంగా తీర్చినా రేపు పుట్టిన బిడ్డను చూసి మీరు ఆనందించ లేరు. వాడు నా వాడే అనే భావన మీలో కలుగదు, కారణం? వాడు మీకు కలిగిన సంతానం కాదు. మరో వ్యక్తి జీవకణాలతో జీవం పోసుకున్న సంతానం. మరో విషయం, ఇలా కనడంలో తృప్తి ఉండదు. శారీరక సంపర్కంతో ఉద్భవించిన బిడ్డ మీద ఉన్న మమకారం ఆయాచితంగా పొందిన బిడ్డపై ఎందుకుంటుంది? మహాభారతంలో. కుంతీదేవి మీకు తెలియదా? కర్ణుడు అనుకోకుండా పుట్టిన బిడ్డ. అందుకే ఎంతో నిర్దయగా నదిలో నెట్టివేయ గలిగింది. అదే




# ధర్మపథం

# భయవాత్సల్యాలు

ప్రజా పాలన విషయంలో ప్రభుత్వం అతి కఠినంగా గాని, అతిమార్దవంగా గాని ప్రవర్తించకూడదని కాళిదాస మహాకవి రఘువంశంలో దిలీపమహారాజును గురించి చెప్తున్నప్పుడు తెలియజేశాడు. దిలీపుడు ప్రజలపట్ల భీకరంగానూ, శాంతంగానూ కూడా ప్రవర్తించేవాడట. కేవలం కఠినంగానే ప్రవర్తిస్తే ప్రజలు అతనిదగ్గరకు వెళ్ళడానికే భయపడతారు. అందువల్ల ప్రభువుపట్ల వారికి అసంతృప్తి కలుగుతుంది. ప్రభువు మిక్కిలి సాధువుగా ఉంటే ప్రజలు అతని తలపై కెక్కి కూర్చుంటారు. ప్రభువు చేతకానివాడనే అభిప్రాయం కలుగుతుంది. అందువల్ల సమయానుకూలంగా ఆయన భీకరంగానూ, ఆకర్షణీయుడు గానూ ఉండేవాడట! దానికి చక్కని దృష్టాంతం కూడా చూపబడింది. సముద్రంలో ప్రాణాలు తీసే జలచరాలూ ఉన్నాయి. అందరినీ ఆకర్షించే రత్నాలూ ఉన్నాయి. క్రూరమైన జలచరాలున్నందున సముద్రంలోకి వెళ్ళడానికి భయం వేస్తుంది. అందలి రత్నాలను సంపాదించాలనే ఆశకొద్దీ సముద్రంలోకి పోవాలనే ఆసక్తి ఉంటుంది గదా! కాళిదాసు దీన్నే ఇలా చెప్పాడు.

"భీమ కాంతైః నృపగుణైః
సబభూవోపజీవినామ్,
అధృష్యశ్చాభిగమ్యశ్చ
యాదో రత్నైరివార్ణవః"




జన సామాన్యం విషయంలోనూ ఇదే పద్ధతి. తమ సంతానానికి తమ పట్ల భయభక్తులు ఉండేటట్లు చూస్తూ, వారి యెడల వాత్సల్యాన్ని చూపుతూ ఉండాలి. తలిదండ్రులు బిడ్డలను మిక్కిలి గారాబంతో చూస్తూ, తామంటే భయం లేకుండా ఉండే రీతిని ప్రవర్తిస్తే వారికి స్వేచ్ఛ ఎక్కువ అవుతుంది. తాము ఎలా ఉన్నా తలిదండ్రులు ఏమీ అనరుగదా! అని యిచ్ఛ వచ్చినట్లు సంచరించడానికి సిద్ధపడతారు. చదువు సంధ్యల మీద బుద్ధి పోదు. అది వారి భవిష్యజ్జీవితానికి గట్టి దెబ్బ! ఇక- వాళ్ళ విషయంలో ఏమాత్రం వాత్సల్యం చూపకుండా ఎప్పుడూ కోపిస్తూ ఉంటే భక్తి ఉండదు సరిగదా. అనిష్ట భావం కలుగుతుంది. అందువల్ల బిడ్డలు తలిదండ్రులను తప్పించుకొని తిరుగుతారు. తమ వంటి వారి సాహచర్యం వల్ల వారు ఇల్లు విడిచి పోవడం కూడా సంభవించవచ్చు. ఒక వేళ ఇతరులు వారికి హితాన్ని బోధించి "బిడ్డలను బాగా గమనించవలె" నని తలిదండ్రులకు చెప్పి - ఇంట్లోనే ఉండేటట్లు చేసినా- ఆ పిల్లలకు పెద్దలపట్ల గౌరవభావం ఉండడం కష్టం. వయస్సు పరిపక్వమై, తలిదండ్రులు ఆర్థికంగానూ, శారీరకంగానూ బాధ పడుతున్నప్పుడు వారిని గమనించ గలరని అనుకోలేము.

అంచేత తలిదండ్రులు తమ బిడ్డలను తగిన పాళ్ళలో వాత్సల్యం తోనూ, తమయందు భయభక్తులు ఉండే విధంగానూ ఉండడం అవసరం. "అతి సర్వత్ర వర్జయేత్" అనే ఆర్యోక్తి అందరూ ఎరిగినదే!

-బులుసు వేంకటరమణయ్య

నవమాసాలు మోసి కనిపెంచిన తల్లి అలా చేయ గలుగుతుందా? కర్ణుడు దైవ యోగంతో జన్మించి అద్భుతమైన వీరు డయ్యాడు. అయినా కుంతి సంతోషించ గలిగిందా? పది మందికి చెప్పుకొని గర్వించ గలిగిందా? ఈ టెస్టుట్యూబు వల్ల కలిగిన సంతానం వల్ల మీరూ అంతే! పోతే తెలివితేటలంటారా? మీకున్న తెలివితేటలు చాలవా? మీలో వున్న యిన్ఫీరియార్టీ కాంప్లెక్సు పోగొట్టుకుంటే నోబెల్ బహుమతి పొందే సంతానం కలుగుతుంది. వెర్రి మొర్రి ఆలోచనలు మానెయ్యండి."

మాధవి మాటల్లో నిజం వుందని పించింది. ఏదో తీరని కోరిక తీర్చుకునేందుకు తను చాలా తప్పుగా ఆలోచించాడు. అయినా ప్రతి టెస్ట్‌ట్యూబ్ బేబి గొప్పది కావాలనే నియమం లేదుగా. పైగా హీనంగానూ వుండవచ్చు. అంతేకాదు. రేపు నిజం తెలిస్తే ఆ బిడ్డ తనని ఎంత నీచంగా చూస్తాడు.

## అతని కోరిక

సామర్థ్యం వుండికూడా తన తండ్రి ఎంత దౌర్భాగ్యానికి పాలపడ్డాడు. అని అనుకోడూ! తమకు సంతానం కలిగే యోగం లేక ఈ దారి ఆలోచిస్తే ఆ ధారి వేరు. కానీ ఇదో? అలా కాదే. నిజంగా తనకు ఇన్ఫీరియార్టీ కాంప్లెక్స్ వుంది. లేకపోతే తను యిలా ఆలోచించడు. తనలో ఆత్మ స్థైర్యం పెంచుకోవాలి. అప్పుడు తను సాధించాలను కునేది సాధించ గలుగుతాడు. అందుకు యితరుల మీద ఆధార పడక్కర్లేదు. చివరికి బిడ్డల మీద కూడా. ఆడవాళ్ళని గురించి కూడా తను తప్పుగా అంచనా వేశాడు. శీలమనేది శారీరక మైనదనే తను ఆలోచించాడు. అది నిజం కాదు. పవిత్రమైన స్త్రీ పరాయి మగాడ్ని గురించి ఆలోచించటమే తప్పుగా భావిస్తుంది. అటువంటప్పుడు పర పురుషుని స్పెరంను తనలో ఎలా దాచుకో గలుగుతుంది? తొమ్మిది నెలలు ఎలా మోయ గలుగుతుంది? అలా మోస్తూ ఎంత చిత్ర క్షోభ అనుభవిస్తుంది. మాధవి వల్ల తనకు జ్ఞానోదయం కలిగింది.

"మాధవీ! చాలా పొరబడ్డాను. ఎంత కోరికతో నీలో అలజడి రేకెత్తించాను. ఆడదాని హృదయం తెలియక అలా అడిగాను. నన్ను క్షమించు" ఆవేదనగా అన్నాడు.

"అయితే ఓ కండిషను. మీరు కొన్నాళ్ళ పాటు బయట ప్రాక్టీసు కట్టిపెట్టి రాత్రిళ్ళు త్వరగా దేవి సన్నిధికి చేరుకోవాలి. ఫామిలీ ప్లానింగ్ మానేసి ఆనందంలో ముంచెత్తాలి. అప్పుడు మనకు ఓ బుల్లి "ఎడిసన్" కన్నుల్లో విద్యుత్ కాంతులు నింపుతాడు" అంటూ మాధవి లతలా అతడ్ని పెనవేసుకు పోయింది. □